# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

గురువారం 13, ఫిబ్రవరి 2025 పేజీలు - 8


# పట్టణ, మండల కేంద్రాల్లో ఇందిరమ్మ మోడల్ నిర్మించాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజలలో అవగాహన కల్పించేందుకుగాను ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో మోడల్ ఇందిరమ్మ ఇం డ్లను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టరేట్లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు బాగుందని, ఇదేవిధంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, ముఖ్యమైన పట్టణాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ఇలాంటి మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒకటి. జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జాతర పనులను పరిశీలించి జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

వివరాలు 8లో

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## -ప్రతిపక్ష నాయకుల మాటలు ప్రజలు నమ్మొద్దు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మొద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం, ధోతిగూడెం, భీమనపల్లి, కనుముక్కుల గ్రామాలలో ఆయన పర్యటించి ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో కావలసిన త్రాగునీరు, సాగునీరు సమస్య పరిష్కరించేందుకు వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరము మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన 14 మాసాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ప్రస్తుతం రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్స రాల పరిపాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి సన్నాహాలు చేస్తుంటే

మిగతా 2లో

# పాత గుట్ట ఆలయంలో పూర్ణాహుతి, కోనేరులో స్వామివారి చక్రస్నాన ఘట్టం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయమైన శ్రీ పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆరవ రోజు ఉదయం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ కొనేరులో స్వామివారి చక్రస్నాన ఘట్టం వైభవంగా జరిగింది. ఆలయ కొనేరులో స్వామి అమ్మవార్ల చక్రస్నాన మహాఘట్టంను కన్నులపండువగా అర్చకులు నిర్వహించారు. చక్రస్నాన మహాఘట్టానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తరించారు. పుష్కరిణిలో లక్ష్మీసమేతుడైన యాదాద్రీశుడు స్నానమాచరిస్తున్న సమయంలో భక్తుల జయజయ హర్షధ్వానాల మధ్య మార్మోగింది. “యాదాద్రివాసా, యాదగిరీశా, గోవిందా గోవిందా” అంటూ భక్తుల యాదాద్రి కొండ పెక్కటిల్లింది. ఈ వేడుకలో ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, పారాయనీకులు, వేద పండితులు, యజ్ఞాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ ఈవో భాస్కరరావు, డి ఈ ఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ లు రఘు, దూశెట్టి కృష్ణ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న మద్యం దుకాణదారులు

## పాత బీర్లు-కొత్త ధరలుమద్యం ప్రియులను దోచుకుంటున్న వైన్‌షాప్ యాజమాన్యాలు

## యాజమాన్యాన్ని నిలదీసిన మద్యం ప్రియులు






నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం(బీర్లు) ధరల రేట్లను పెంచింది. పెంచిన రేట్లను బుధవారం నుండి అమలులోనికి తీసుకు వచ్చింది. కాగా మద్యం దుకాణాలలో ఉన్న పాత స్టాకును మద్యం దుకాణదారులు పాత రేట్లకు విక్రయించవలసి ఉండగా బుధవారం నుండి రేట్లు పెరిగాయని నూతన రేట్లు అమలులోనికి వచ్చాయని పాత స్టాకు బీర్లను కూడా కొత్త రేట్లకు అమ్మడంతో మద్యం దుకాణాదారులను మద్యం ప్రియులు నిలదీశారు. మందు బాబులు బీర్లు కొనడానికి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మద్యం దుకాణం,శ్రీ బాలాజీ మద్యం దుకాణం లకు వెళ్లి రెండు బీర్లను అడగగా రెండు బీర్లకు 360 రూపాయలు చెల్లించమనడంతో 150 రూపాయలకు ఒక బీరు చొప్పున రెండు బీర్లకు 300 అవుతుంది కదా 60 రూపాయలు ఎక్కువ అడుగుతున్నారు.ఎందుకని ప్రశ్నించగా ఈరోజు నుండి రేట్లు పెరిగాయని చెప్పడంతో బీరు సీసాల పైన రేట్లు పాతవి ఉన్నాయి కదా కొత్త రేట్లు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతో దుకాణదారులకి మద్యం ప్రియులకి మధ్య వాగ్వివాదం జరిగింది.అయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో బీర్లను విక్రయించి ఎక్కువ డబ్బులను చెల్లించాల్సి రావడంతో అయోమయ స్థితిలో పడినట్లు వారు తెలిపారు.పాత స్టాక్ కు కొత్త రేట్లు ఏంటి అని వారు ప్రశ్నించినప్పటికీ ఈరోజునుండే కొత్త రేట్లు అమలులోకి వచ్చాయని యాజమాన్యం వారు తెగేసి చెప్పడంతో

మిగతా 2లో

# సాయమ్మ మృతి బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే బొల్లం



మునగాల, మేజర్‌న్యూస్ : మిట్టగణుపుల సాయమ్మ మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన మిట్టగణుపుల వీరబాబు నాయనమ్మ మిట్టగణుపుల సాయమ్మ దిశదినకర్మ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. మృతురాలు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగరు రమేష్, అజయ్ కుమార్, గడ్డం లక్ష్మీనారాయణ, సోమిరెడ్డి వీరారెడ్డి, నాగిరెడ్డి లింగయ్య, పుల్లయ్య, మంగయ్య, రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డీ, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులలో ధర్నా



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదంలో మరణించినటువంటి ఉపాధ్యాయురాయులకు న్యాయం జరగాలని విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. నిర్లక్ష్యంతో రోడ్డు వేస్తున్నటువంటి కాంట్రాక్టర్ పైన, అదే విధంగా ఢీ కొట్టిన వాహన బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయురాలు కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లెబోయిన మహేష్, వినయ్ కుమార్, జి.నవీన్ పాల్గొన్నారు.

# రాయల్ యూత్ నిరుపేద కుటుంబానికి చేయూత

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పురపాలక కేంద్రంలోని బంగారిగడ్డ రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల పక్షవాతంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ బాబాకి యూత్ సభ్యులందరూ కలిసి 30,000 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం వారికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ 20వ వార్డు కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, చోటేబాయ్ షాదీఖానా చైర్మన్ ఎండి కరీం, రాయల్ యూత్ అధ్యక్షులు మహమ్మద్ యూనుస్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ ఏజాస్, మహమ్మద్ ఇస్మాయిల్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫర్ధిన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలను బుదవారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం చేపట్టబోయే కార్పొరేషన్ పదవులలో మునుగోడు కార్పోరేషన్ పదవి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటీ నారాయణ, మాజీ ఎంపీటీసీలు, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, వనం యాదయ్య, మాజీ సర్పంచ్‌లు గుర్రాల పరమేష్, పంతంగి స్వామి, యువజన కాంగ్రెస్ మండల నాయకులు జంగిలి నాగరాజు, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్, సింగారం గ్రామశాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి, పగిడిమర్రి నరసింహ చారి, బండారు మల్లేశం, జెట్టి గణేష్,



బొందు రవి, వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, బీసం కృష్ణ, దోటీ మహేష్, పాలకురి మహేష్, దుబ్బ ప్రభాకర్, బొల్లం మహేష్, ఈద పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రతిపక్ష నాయకులు ప్రభు త్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, పునాదిగాని కాలువలకు 500 కోట్ల నిధులను మంజూరు చేయించానని గుర్తు చేశారు. భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. పోచంపల్లి మండలానికి అనేక అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో బస్సు సర్వీసులను ప్రజల సౌకర్యార్థము పెంచడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడక వెంకటేశం, కళ్లెం రాఘవరెడ్డి, భారత లవ కుమార్, తడక రమేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, అనిరెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య, తోట శ్రీనివాస్, మన్నె వెంకట్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, గునిగంటి రమేష్ గౌడ్, టి.వెంకటేష్, బాలం మల్లేష్, రావుల లింగస్వామి, మురళి, రాజిరెడ్డి, లింగస్వామి, మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న మద్యం దుకాణదారులు

*(మొదటిపేజీ తరువాయి)*

గత్యంతరం లేక ఎక్కువ డబ్బులను వెచ్చించి బీర్లను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మందు ప్రియులు వాపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బుధ వారం నుండి వచ్చిన కొత్త స్టాక్ ను మాత్రమే నూతన ధరలతో విక్రయించాల్సి ఉండగా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతో పాత ధరలకు విక్రయించాల్సిన బీర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొత్తగా వచ్చిన స్టాక్ ను మాత్రమే నూతన రేట్లకు విక్రయించాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను పక్కకు పెట్టి ఇదే అదునుగా మద్యం దుకాణదారులు కొత్త రేట్లు చెప్పి మద్యం ప్రియుల జేబులకు చిల్లులు వేస్తూ అధిక లాభాలను గడిస్తున్నారు. అధిక ధరల పేరుతో మద్యం ప్రియులను ఇబ్బందులకు గురి చేస్తున్న మద్యం దుకాణదారులపై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయమై వివరణ అడిగేందుకు ఎక్సైజ్ సీఐ తుంగతుర్తిని చరవాణిలో ప్రయత్నించగా వారు చరవానిని అందుకోకపోవడం గమనార్హం.


# గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : లయన్స్ ఐ హాస్పటల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డు నందు గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాన్ని లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్ మాట్లాడుతూ వార్డులోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరీక్షల అనంతరం కంటి అద్దాలు ఇవ్వడంతోపాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మారెడ్డి, నూకల వెంకటరెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, మీలా వంశీ, వెంపటి శబరినాథ్, బండారు రాజా, కుమ్మరికుంట్ల లింగయ్య, బావ్‌సింగ్, నూక వెంకటేశంగుప్తా, మిర్యాల సుధాకర్, బెజగం ఫణి, వుల్లి రామాచారి,



బొమ్మగాని సైదులు, ముద్ద బిక్షపతి, జానయ్య, మాశెట్టి శ్రీనివాసులు, గంట పవన్ ఆప్తమాలజిస్ట్, బాణాల వీరేంద్రచారి, సందీప్, కార్తీక్, కళ్యాణ్, వేణు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# సారాయి విక్రయిస్తే కేసులు తప్పవు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అక్రమంగా సారాయి తయారు చేసిన గానీ, విక్రయించిన గాని లేదా ప్రోత్సహించినా గానీ కేసులు తప్పవని పెన్‌పహాడ్ ఎస్సై గోపికృష్ణ అన్నారు. మండల పరిధిలోని నూర్జాహాన్‌పేట గ్రామశివారులో గల గుట్టలలో సారాయి తయారు చేయు స్థావరాలపై దాడి చేసి 10 లీటర్ల పానకం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. తనిఖీలో ఆయన వెంట సిబ్బంది ప్రవీణ్, నరేష్ రెడ్డి ఉన్నారు.

# ఘనంగా కృష్ణవేణి హైస్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు






చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్ 17వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఎస్.ఎం రెడ్డి వేడుకల మందిరంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ ఆలీ, మండల విద్యాధికారి ఈ.గురువరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వడ్డానం శ్రీనివాస్ మాట్లాడుతూ కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు కొంతమంది యువకులు పవన నిర్మాణ అని విద్యార్థులకు పద్యం రూపంలో అవగాహన కల్పించారు. సమయపాలన నేర్చుకోవడం అనేది విద్యార్థి భవిష్యత్తుకు మూలం అని అన్నారు. పిల్లల పట్ల నిరంతర పర్యవేక్షణలో తల్లిదండ్రులు ఉండాలని తెలిపారు. అనంతరం విరాహత్ హలీ మాట్లాడుతూ టెక్నాలజీ పట్ల మంచి చెడులను గుర్తించాలని తెలిపారు. వైద్యుడు ఒక జీవికి కత్తితో ప్రాణం పోస్తారు, అదే కత్తి శత్రువును ప్రాణం కూడా తీస్తుందని కత్తి మాదిరిగా టెక్నాలజీని గుర్తించాలని తల్లిదండ్రులను కోరారు. సర్టిఫికెట్ కాదు సమాజంలో ఉత్తముడుగా సంస్కారవంతుడుగా ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. ఏకాగ్రతతో ముందుకు వెళితే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. మండల విద్యాధికారి గురువారం మాట్లాడుతూ పిల్లలతో ప్రతిరోజు అర్ధ గంట సమయం గడపాలని తల్లిదండ్రులను కోరారు. జీవితంలో పరీక్ష ఒక భాగమేనని అన్నారు. ఆత్మస్థైర్యం పెంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హైస్కూల్ చైర్మన్ గుత్తా గోపాల్ రెడ్డి, కరస్పాండెంట్ కవిత, ప్రిన్సిపల్ రమేష్ అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంజనపెల్లి జానయ్య మృతి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన సిపిఎం మాజీ ఎంపిటిసి, పిఏసిఎస్ డైరెక్టర్ అంజనపెల్లి పిచ్చమ్మ భర్త జానయ్య(85) మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఈయనకు భార్య, ఏడుగురు కుమార్తెలు ఉన్నారు. బుధవారం జరిగిన ఈయన అంత్యక్రియలు నందు సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు మృతదేహంపై అరుణ పతాకాన్ని పెట్టి పుష్పగుచ్చాలు ఉంచి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో వివిధ పార్టీల నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, కొక్కిరేణి పిఏసిఎస్ చైర్మన్ చందా చంద్రయ్య, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పిన్నాని కోటేశ్వరరావు, గుంట వెంకటేశ్వర్లు, ఎస్సై గోపికృష్ణ, ధనియాకుల వెంకటేశ్వర్లు, రణపంగి కృష్ణ, గుర్రం గోపాల్ రెడ్డి, మడ్డి అంజిబాబుగౌడ్, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, అనంతుల గురవయ్య, నందిగామ సైదులు, కస్తాల వెంకటేశ్వర్లు, విజయకుమార్, మిర్యాల వెంకటేశ్వర్లు, రణపంగి రమణయ్య ఉన్నారు.



### అద్దె భవనాల్లో సమస్యలతో కునారిలుతున్న మైనార్టీ

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

### ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : గురువారం జిల్లా కేంద్రం నాగిరెడ్డిపల్లి మైనారిటీ గురుకులాన్ని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మైనార్టీ గురుకులాలు దశాబ్ద కాలం కావస్తున్నప్పటికీ నేడు ఇంకా అద్దె భవనాల్లో సమస్యలతో కునాల్లుతున్నాయని లక్షలాది రూపాయలు అద్దెలు చెల్లిస్తున్నప్పటికీ విద్యార్థుల సౌకర్యం కొరకు సొంత భవనాలు నిర్మించడంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుంది అని అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల భవనం ప్రహరీ గోడ లేకుండా పట్టణానికి దూరంగా ఉండడం వలన తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించడం కోసం వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. జిల్లా అధికారులు గురుకులం, సంక్షేమ హాస్టల్లో జిల్లా స్థాయి అధికారులు నిద్ర చేయాలని మొక్కుబడి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆ హాస్టల్లో ఉన్న పరిస్థితులు అక్కడ సమస్యలను గుర్తించి జిల్లా కలెక్టర్ గారికి నివేదించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ప్రస్తుత జిల్లా కేంద్రంలోని గురుకులం భవనంలో 352 మంది విద్యార్థులకు 16 బాత్రూంలు మాత్రమే ఉన్నాయని అవి కూడా మలవిసర్జన చేసే బాత్రూంలోనే స్నానం చేయవలసిన పరిస్థితులు దాపురించాయని వెంటనే జిల్లా కలెక్టర్, మైనార్టీ గురుకులాన్ని సందర్శించి అదనపు మరుగుదొడ్లు స్నానాల గదులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, గతంలో బస్వాపురం వద్ద ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని మైనార్టీ గురుకులానికి కేటాయించినప్పటికీ నూతన భవన నిర్మాణం కోసం నిధులు వెచ్చించకపోవడం వలన పనులు ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, రానున్న బడ్జెట్‌లో జిల్లాలోని భువనగిరి, ఆలేరు చౌటుప్పల్ ప్రాంతాలలోని మైనార్టీ గురుకులాలకు సొంత భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ గురుకులంలో బోధన సిబ్బంది కొరత ఉందని చాలాకాలంగా సిబ్బంది నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి 12 వేల జీతం ఇచ్చి 12 గంటలు పనిచేస్తున్నారని ఉన్నతమైన లక్ష్యాలతో నిర్వహిస్తున్న గురుకులంలో ఇలా నాన్ టీచింగ్ సిబ్బందిని మోసం చేసి శ్రమ దోపిడీ చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఇతర బీసీ సంక్షేమ హాస్టల్లో నాన్ టీచింగ్ సిబ్బందికి 15 వేల జీతం ఇస్తూ మైనార్టీ గురుకులం లో పనిచేసే సిబ్బందికి 12 వేలు ఇవ్వడంలో అంతర్యం ఏమిటని నాన్ టీచింగ్ సిబ్బంది అందరికీ 18 వేల కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను కలిసి మాట్లాడి ఉన్నప్పుడు అనేక సమస్యలను బృందం దృష్టికి తీసుకువచ్చారు కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్ల కొరత ఉందని మరికొన్ని కంప్యూటర్లు కేటాయించాలని అదేవిధంగా సెక్యూరిటీ గార్డులు ఇద్దరు మాత్రమే ఉండడం వలన ఎవరికైనా అత్యవస పరిస్థితి వచ్చి విధులకు రాని పరిస్థితులలో సమస్య అవుతుందని అదనంగా ఒక సెక్యూరిటీ గార్డ్ నియమించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్ ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి సలీం ఎండి సాజిద్ ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృాఎహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీవుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలువులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకొని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృాఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు.

### బియన్ తిమ్మాపురం

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### గూడూరు నారాయణ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి గారు బియన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులతొ కలిసి ఇండ్ల నష్టపరిహారం విషయంలో అదనపు కలెక్టర్ వీరరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ అక్కడ ఇండ్లు శీధీలవస్తకు వచ్చి కూలిపోయే స్థితికి వచ్చాయి అని ప్రాజెక్టులో నీరు వచ్చి క్రిమి క్రిటకాలు ఇండ్లలోకి వస్తున్నాయి అని అక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకు తున్నారన్నారు. ఇండ్ల నష్టపరిహారం వచ్చి 3 నెలలు అవుతొంది గ్రామస్తులకు ఎందుకు ఇవ్వట్లేదని ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు. అందుకు అదనపు కలెక్టర్ స్పందించి గ్రామస్థులకు ఇచ్చే డబ్బులు ఏక్కడ పోలేదని వారికి త్వరలో గ్రామంలో గ్రామ సభ పెట్టి వారి ఖాతాలలో జమ చేస్తామని హామి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వల్దాస్ రాజ్ కాళభైరవ,వలందాసు గండేయ్య, పిన్నం గణేష్, హరినాథ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు మృతి పట్ల సంతాపం



మోత్కూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని దాచారం గ్రామ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జమీన బేగం రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ దాచారం హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, యువకులు ర్యాలీ నిర్వహించారు. జోహార్, జోహార్ మేడం అని నినాదాలతో శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు.

**పాలడుగులో**

మండలంలోని పాలడుగు గ్రామంలో దాచారం గ్రామంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జబీనా బేగం మృతికి కాంట్రాక్టర్, పోలీసుల నిర్లక్ష్యమమే కారణమని బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమయిన వారిని తక్షణమే శిక్షించాలని కోరారు. ఉపాధ్యాయురాలు జమీన బేగం మృతి పట్ల మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, విశ్రాంత ఎంఈఓ బద్దం యాదిరెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంతటి వెంకటయ్య,ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, బీజేపీ మండల ఆధ్యక్షుడు గూదే మధుసూదన్, బిఎస్పీ నాయకులు కొంగరి బాలరాజు, గ్రామస్తులు పులుగం వెంకట్ రెడ్డి, బరిగెల నారాయణ, ఇంద్రమ్మ, సోమలక్ష్మీతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులలో ధర్నా

మోత్కూర్, మేజర్‌న్యూస్ : రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదంలో మరణించినటువంటి ఉపాధ్యాయురాయులకు న్యాయం జరగాలని విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో ధర్నా నిర్వహించారు.



నిర్లక్ష్యంతో రోడ్డు వేస్తున్నటువంటి కాంట్రాక్టర్ పైన, అదే విధంగా ఢీ కొట్టిన వాహన బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయురాలు కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లెబోయిన మహేష్, వినయ్ కుమార్, జి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేసిన మూడవత్ రవీందర్



రాజపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం ఎన్ ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ రవీందర్ పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సుమారు 120 మంది విద్యార్థులకు పరిచయ ప్యాడ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువజన కాంగ్రెస్ నాయకులు గణేష్, వెంకటేష్ శ్రీకాంత్, కార్తీక్, వినోద్, నరేష్ ప్రణయ్, తరుణ్, రామ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి

# దేవాలయ కమిటీ అధ్యక్షునిగా కుర్రి గోపయ్య యాదవ్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నాయకులు చిత్తలూరు శివయ్య గ్రామ పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు బుధవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. చైర్మన్‌గా గ్రామానికి చెందిన కుర్రి గోపయ్య యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయకుల అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్నేని బాబు మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈనెల 22 23 తేదీల్లో జరగబోయే వార్షికోత్సవానికి అన్నదానం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.నూతన కమిటీకి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఉన్నారు.



# ఘనంగా కొండూరు పవన్ పుట్టినరోజు వేడుకలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు మాల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొన్నారు. కొండూరు పవన్‌కి మంచి భవిష్యత్తు ఉందని, పార్టీలో మంచి పేరు ఉందని ఆయన అన్నారు. శాలువా కప్పి, కేకు తినిపించి ఎమ్మెల్యే బాలునాయక్ పవన్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. శాలువా కప్పి పలువురు సన్మానించారు. దేవరకొండ నియోజకవర్గం చెందిన నాయకులు, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోడకండ్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మదారిగూడెంలో విద్యుత్‌షాక్‌తో ఇల్లు దగ్ధం

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పరిధిలోని మదారిగూడెం గ్రామంలో అచ్చిరెడ్డి కాలనీ బొడ్డుపల్లి శంకర్ ఇల్లు కరెంట్ షాక్ సర్క్యులేషన్ వల్ల ఇల్లు పూర్తిగా కాలిపోయింది. బొడ్డుపల్లి శంకర్ ది నిరుపేద కుటుంబం నలుగురు ఆడపిల్లలు బొడ్డుపల్లి శంకర్ వృత్తి గ్రామపంచాయతీలో టాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. రెక్కడతనె గాని కడుపునిండాని కుటుంబం వారిది. ఇట్టి విషయం తెలుసుకున్న. గ్రామ పార్టీ అధ్యక్షుడు. అలాగే గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారి వంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం నుండి కూడా సహాయ అందిస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సర్వర్ మాజీ సర్పంచ్ పోశం శ్రీనివాస్ గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, షర్ఫుద్దిన్, ఇబ్రహీం, జలీల్ సలీమ్, రావుల శంకరయ్య, రావుల సీతారాములు గడ్డం శీను, సీత ముత్తయ్య, రావులా పాటి వెంకయ్య, తరి సైదులు, ఎడవల్లి ఏసోబు, బొడ్డుపల్లి శంకర్ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది.



చండూర్‌లో విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో

# ప్లాటినం జూబ్లీ వేడుకలు



చండూరు, మేజర్‌న్యూస్ : విద్యుత్ సిబ్బంది బుధవారం సబ్ స్టేషన్ ఆవరణలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించారు. జిల్లా నాయకత్వం పిలుపుమేరకు చండూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో చండూరు 1104 యూనియన్ మండల అధ్యక్షుడు యం.డి.షజ్జు పాష 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించినారు. అనంతరం నల్లగొండ డివిజన్ కోశాధి కారి యం.డి.షరీఫ్ పాష కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని అనేక పోరాటా లు ఉద్యమాలు చేసి విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయించి కార్మిక సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడి ఎందరో కార్మికుల జీవితాలలో వెలుగు నింపిన యూనియన్ అని అలాంటి ఘన చరిత్ర కలిగినటువంటి మన యూని యన్. 74వ వసంతం పూర్తి చేసుకొని 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేషం, ముత్యంరెడ్డి, చంద్రమౌళి, వెంకన్న, గోవర్దన్, సురేష్ రెడ్డి, సైదులు, హరిలాల్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారా ధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమా నంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామా ర్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనా మాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా బుధవారం సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.

# ఢిల్లీ గడ్డపై గర్జించిన యువ నేత భూక్య సంతోష్‌నాయక్



భువనగిరి, మేజర్‌న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ మహాధర్నానీ ఉద్దేశించి మాట్లాడుతు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఫిబ్రవరి 15 జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని చెప్పేసి అలాగే అలాగే సేవాలాల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చెప్పేసి, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ మహాధర్నాను ఏర్పాటు చేయడం జరిగింది, భారతదేశంలో బంజారాల జనాభా 16 కోట్లు,అలాగే తెలంగాణలో 40 లక్షల బంజారా ప్రజలు ఉన్నారు, దేశంలో అన్ని రాష్ట్రాల్లో బంజారాల ఒకే భాషను మాట్లాడతారు, అది గోర్ బొలి, అట్టి గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికారిక భాష గుర్తించాలని చెప్పేసి డిమాండ్ చేస్తూ, తిరుమలలో హతిరా మహారాజ్ యొక్క ఆస్తులను కాపాడాలని టిటిడి బోర్డులో గిరిజనులకు పదవులు ఇవ్వాలని, లక్కీస బంజారా సేవాలాల్ మహారాజ్ ఫోటోను సెంట్రల్ పార్లమెంట్లో పెట్టాలి, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, రాష్ట్రాల నుండి గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన తెలిపారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎట్టి డిమాండ్ల నెరవేర్చాలి లేనియెడల పెద్ద సంఖ్యలో మరోసారి ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో భారీ సభ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో నాలుగు గదుల ప్రారంభోత్సవం

– నన్నూరి నర్సిరెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామం లో బుధవారం ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో నాలుగు గదుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, డాక్టర్ జాస్తి సుబ్బారావులు హాజరై ప్రారంభించారు. ఈ సభా కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన, నిర్వహించారు. ముఖ్య అతిథులు నన్నూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ, యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతుల కుమారుడు ఆదిశేష సాయి, జ్ఞాపకార్థం నాలుగు గదులు పది లక్షల రూపాయలతో సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టి ఈరోజు ఇందిరా అనాధ వృద్ధాశ్రమానికి అందించడం చాలా అభినందనీయ విషయమని, ఇందిరా అనాధ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నాగిరెడ్డి విజయమ్మ, ఎంతో సేవాభావంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి, ఎంతోమంది దాతలు సాయ సహకారాలతో ఈ యొక్క వృద్ధాశ్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారన్నారు, మునుముందు మా వంతుగా కూడా ఈ యొక్క ఇందిరా అనాధ వృద్ధాశ్రమానికి సాయ సహకారాలు అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, చెరుకుపల్లి వెంకట నరసయ్య, ఎలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి, వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షురాలు గీత, సీనియర్ సిటిజన్ విద్యాసాగర్, మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్, ఓరుగంటి ప్రభాకర్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఆశ్రమ కోఆర్డినేటర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ చండూర్ సేవ వారి ఆధ్వర్యంలో

# విద్యార్థులకు టెన్త్ క్లాస్ సంబంధించిన సామాగ్రి పంపిణీ




చండూర్, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో 10వ విద్యార్థులకు పరీక్షల సామాగ్రి లయన్స్ క్లబ్ ఆఫ్ చండూర్ సేవా వారి ఆధ్వర్యంలో 10వ విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని లయన్స క్లబ్ ఆఫ్ సూర్యాపేట 320ఇ రీజిన్ 4 ఆర్‌సి గుడుపూరి వెంకటేశ్వరరావు సహకారంతో జడ్పీహెచ్ఎస్ చండూరు స్కూల్లో దాదాపు 100 మంది విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు డిక్షనరీ స్కేలు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారిగడ్డ విద్యార్థుల యొక్క శారీరక మానసిక దృఢత్వం కొరకు క్రీడా సామాగ్రిని పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల బహూకరించారు. ఈ సందర్భంగా పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల చేత యువత సాధికారత అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులు గుడుపూరు వెంకటేశ్వరరావుని పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాలని అభినందించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా ఆర్సీ రీజియన్ చైర్పర్సన్ గడ్డం ప్రదీప్ కుమార్, లైన్స్‌క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ చండూరు సేవ సంగు జానయ్య, కార్యదర్శి లతీఫ్ పాషా, ట్రెజరర్ వెంకటరెడ్డి, లవ కుమార్, నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్, జగదీశ్ లైన్ పెద్దలు పాఠశాల ఇన్చార్జ్ హెడ్‌మాస్టర్లు వాసంతి, రామలింగం ఉపాధ్యాయులు సుధీర్, చందు పాల్గొన్నారు.

# మేధావులు బిజెపి వైపే ఉన్నారు




భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ వరం గల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రబారి డా" ఓ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రతి కార్యకర్త కంకణం బదులే పని చేయాలి, బూతులలో ప్రముఖులను నియమించుకొని కార్యా పద్ధతిలో ఉపాధ్యాయులని రెండు మూడుసార్లు కలవాలి అని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు చాలా మేధావులు ఉంటారు మేధావులంతా కూడా బిజెపి సైడే ఉన్నారు. ఎమ్మెల్సీలో కూడా మన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ వైపు మేధావులందరూ ఉన్నారు మున్నా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చాలామంది మధ్యతరగతి వాళ్లకు అనుగుణంగా రావడం సంతోషకరంగా ఉందని చాలామంది ఉపాధ్యాయులు తనతో అన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ బోనగిరి అసెంబ్లీ ప్రబారి ఒట్టు పెల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలకు మార్గా నిదేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డా " బూర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సిఎన్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, నల్ల నర్సింగ్ రావు, మాయ దశరథ, ఎలె చంద్రశేఖర్, డిఎల్ఎన్ గౌడ్, వైజయంతి, పట్నం కపిల్, కృష్ణ, సుదర్శన్, సురేష్, ప్రభాకర్, శైలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# చిరు వ్యాపారుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ చిరు వ్యాపారుల కార్మిక సంఘం, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చౌటుప్పల పురపాలక అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సమస్యలపై స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వి.శేఖర్ రెడ్డికి బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, యాదాద్రి భువనగిరి జిల్లాప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్యలు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు సుమారు 300 మంది ఉన్నట్లు తెలిపారు. వారి జీవనోపాధికి దాదాపు 35 సంవత్సరాల నుండి అన్ని రకాల చిరు వ్యాపారస్తుల కుటుంబ సభ్యులు దీనిపైనే ఆధారపడి నివసిస్తున్నట్లు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో ఉన్న వ్యాపారస్తులకు తేదీ గడువును పెంచాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ చిరు వ్యాపారుల కార్మిక సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, ఉపాధ్యక్షులు ఎండి చాంద్ పాష, ప్రధాన కార్యదర్శి వలిగొండ భిక్షం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి ఆరిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం



కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పగడిమర్రి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకు నిత్యపూజ, రుద్రహోమం, పూర్ణహుతి, ఉదయం 11గంటలకు శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణం, వీరబ్రహ్మేద్రస్వామి హోమము, గణపతి పుణ్యావాచనం, దోజారోహణం, బలిహరణ, వీరబ్రహ్మేంద్రస్వామి వారి మూలమంత్ర హోమము, తీర్ధప్రసాద వినియోగం, గోత్రనామార్చనలు, కుంకుమార్చనలు, తీర్ధప్రసాదాలు, మంగళనీరాజనం, మంత్రపుష్పములు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణంకు పట్టు వస్త్రాలను గోలి జగాల్‌రెడ్డి రజీత అందజేసారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్‌లు గోలి నర్సిరెడ్డి, కృష్ణావేణి కృష్ణారెడ్డి, ఇడుకుళ్ళ రవీందర్, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు సత్తయ్య, కుక్కల శేఖర్‌రెడ్డి, కోట్ల వెంకన్న, ఆలయ అర్చకులు వెంకటనర్సయ్య, రేపు అనగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం జరుపడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# జాతర పనులను పరిశీలించి జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్





చివ్వెంల, మేజర్‌న్యూస్ ః దురాజుపల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అదనపు ఎస్పీ నాగేశ్వర్ రావు, సూర్యాపేట డిఎస్పీ రవి, స్థానిక సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై మహేశ్వర్‌లతో కలిసి జాతర ప్రాంగణంలో పోలీసు భద్రత ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను, జాతర రూట్ మ్యాప్, గ్లోబల్ మ్యాప్‌లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల యొక్క వాహనాలు నిలపటానికి ఏర్పాటు చేసిన భారీ పార్కింగ్ ప్రదేశాలను, సిబ్బంది వసతి, జాతరకు వచ్చిపోయే మార్గాలు, జాతర ప్రాంగణంలో బారికెడ్‌ల ఏర్పాటు, దేవస్థానం రక్షణను ఎస్పీ పరిశీలించారు. జాతర ప్రారంభమయ్యే 16వ తేదీ నుండి జాతీయ రహదారి 65పై వాహనాల మళ్లింపం ఉంటాయని మరొకసారి వివరించారు. జాతరకు 2000 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట రక్షణ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతర ప్రాంగణంలో 68 సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి 24 గంటలు నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. దొంగతనాలు జరగకుండా స్పెషల్ టీమ్స్, క్రైమ్ కంట్రోల్ టీమ్స్, సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ అనుమానితులను, కొత్త వ్యక్తులను గుర్తించి దొంగతనాల నివారణకు కృషి చేస్తారని తెలిపారు. మహిళల భద్రతకు షీ టీమ్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఎవరైనా తప్పిపోయినట్లయితే కంట్రోల్ రూమ్ ద్వారా సహాయం పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయిరామ్, శ్రీకాంత్, బాలు నాయక్, వీరయ్య, సిబ్బంది ఉన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి : డిఎస్పీ రవి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః రుచికరమైన ఆహార పదార్థాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని, వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని సూర్యాపేట డిఎస్పీ రవి అన్నారు. బుధవారం నాడు బ్లూసీ సెంటర్‌లో కామాక్షి మెస్ అండ్ హోటల్‌ను డిఎస్పీ రవి ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార పరంగా విస్తరిస్తుందని, వివిధ పనుల కోసం సూర్యాపేటకు వచ్చే వారి కోసం టిఫిన్స్, భోజనం రుచికరంగా అందించి కస్టమర్‌లచే అభినందనలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు బానోతు నరేందర్, కామాక్షి దంపతులు డిఎస్పీ రవిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బానోతు నరేందర్ మాట్లాడుతూ తమ హోటల్ నందు ఉదయం అన్ని వెరైటీల టిఫిన్స్, మధ్యాహ్నం శాఖాహార భోజనం, చపాతి, పరోటా, సాయంత్రం టిఫిన్స్ లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బానోతు నరేందర్ కామాక్షి దంపతులు, దేవ్లా నాయక్, బాలు నాయక్, లచ్చిరాం నాయక్, బండి శ్రీనివాస్ గౌడ్, నర్సింహ నాయక్, నాగరాజు, దీపు, కృష్ణ, అయోధ్య, జలందర్ తదితరులు పాల్గొన్నారు.





# గమ్యం చేరాలంటే విద్యార్థికి చదువే ఒక ఆయుధం

## నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : బుధవారం చింతపల్లి మండలం పరిధిలోని గోడుకొండ్ల వీటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి, వాటిని సహకారం చేసుకోవాలంటే కష్టపడి, ఇష్టంగా చదివి ,పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని, మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని, అందుకోసం పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం సంతోషకరమని అన్నారు. పాండురంగారావు ధనికుడు కాదు అలానే ఉద్యోగం లేదు, కానీ తనకున్న ఆలోచన ఆశయం ఆయన నడిపిస్తుందని, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ లాంటి జిల్లాలో కూడా, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని, ఆన్లైన్ గేమ్ లకు, ఇతర విష సంస్కృతికి దూరంగా ఉంటూ, తల్లిదండ్రుల శ్రమను వృధా పోకుండా, పాఠశాలకు గ్రామానికి విద్యను బోధించే గురువులకు, మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా జీవితాన్ని మలుచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై, బంగారు భవిష్యత్తును పాడు చేసుకునే పరిస్థితి నెలకొందని, వాటన్నిటిని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుండే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థుల పైన ఉందని పిఆర్‌ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధితో పాటు సామాజికపరమైన అంశాల పైన, సమాజాన్ని చైతన్యవంతం చేయాలని, ప్రయత్నం విలువైందని భవిష్యత్తులో పాండురంగారావు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి వ్యవస్థ మార్పు కోసం పిఆర్‌ఆర్ ఫౌండేషన్ సేవలు కొనసాగాలని వారు ఈ సందర్భంగా అన్నారు. విద్యార్థులు వారికి నచ్చిన రంగానించుకొని అందులో విజయం సాధించే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ పిఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండు రంగారావు, చింతపల్లి మండల మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ చేతుల మీదగా విద్యార్థులకు లాస్ట్ రివిజన్ బుక్ అందించడం జరిగింది.



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాలకు అన్ని విధాలుగా తనవంతుగా ప్రోత్సాహం అందిస్తున్న మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.